# రైతుల సమస్యలు తీర్చడానికె పొలం పిలుస్తుంది

### మండల వ్యవసాయ అధికారి ఏ. లలిత

**కావలి : పెన్ పవర్–( ఆర్సీ ఇంచార్జ్ ) జులై 22**

కావలి రూరల్ పరిధిలోని గౌరవరం గ్రామంలో మంగళవారం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ అధికారిని ఏ. లలిత పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సమస్యలు తీర్చుడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమాల ద్వారా వరి పొలాల సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్



కంపెనీ నుండి వాసు, రైతులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# ప్లాస్టిక్ రహిత సమాజంగా ఉండాలని ప్లాస్టిక్ భూత వేషధారణలో

# అవగాహన కల్పించిన శానిటరీ ఇన్స్పెక్టర్ ఎండి బషీర్









**కావలి పెన్ పవర్ జూలై 22**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎక్కడ కూడా మురికివాడలు మురికి ప్రదేశాలు కల్పించకుండా స్వచ్ఛ్ ఆంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతినెల మూడవ శనివారం నిర్వహించాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్గా ఉండాలని ఉద్దేశంతో ఎక్కడ కలిసి ప్రబలకుండా పరిశుభ్రమైన ప్రాంతంగా ఉండేందుకు ఉన్నత అధికారులు ప్రజలు ఈ స్వచ్ఛందర స్పందనలు భాగం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కావలి మున్సిపాలిటీ కూడా స్వచ్ఛంద-స్వర్ణాంధ్రలో భాగంగా కావలి పురపాలక సంఘం నిర్వహిస్తున్న ప్లాస్టిక్ రహిత అవగాహన కార్యక్రమంలో ప్లాస్టిక్ భూత వేషధారణలో ప్రజలకు వినూత్నంగా అవగాహన కల్పించిన కావలి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎండి బషీర్ 19-7-2025న తిరుపతిలో నిర్వహించిన స్వచ్ఛంద స్వర్ణాంధ్ర ప్లాస్టిక్ కాలుష్య రహితం ని అంతం చేయడం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కావలి శా నిటరీ ఇన్స్పెక్టర్ ఎండి బషీర్ కి అవార్డు ప్రధానం చేశారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఎండి బషీర్ను కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని అభినందించారు. అలాగే కావలి పురపాల సంఘ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సానిటరీ సెక్రటరీ మరియు పురపాలక సంఘ సిబ్బంది ఎండి బషీర్ సానిటరీ ఇన్స్పెక్టర్ ని సన్మానించి ఘనంగా అభినందనలు తెలిపారు. కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, మన రాష్ట్రంలో కావలి మున్సిపాలిటీకి ఈ అవార్డు రావడం గర్వంగా, సంతోషంగా ఉందని అలాగే ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధి నిర్వహణలో మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని రానున్న రోజుల్లో కావలి మున్సిపాలిటీకి ఇంకా ఎన్నో ఇలాంటి అవార్డులు అందుకోవాలని ఈ సందర్భంగా కోరుకున్నారు.

# మామిడి రైతులకు కుటమి ప్రభుత్వం అండగా నిలిచింది

### తొట్టంబేడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జయచంద్ర నాయుడు



**శ్రీకాళహస్తి – పెన్ పవర్, జులై 22**

మామిడి రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలిచిందని శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జయచంద్ర నాయుడు పత్రికాపూర్వకంగా తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జయచంద్ర నాయుడు మాట్లాడుతూ . ఉమ్మడిచిత్తూరుజిల్లాలో కూటమి ప్రభుత్వం మామిడి రైతులకు కిలోకు రూ.4 చొప్పున సబ్సిడీ ఇవ్వనున్నారనీ. రూ.150 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఇతర రాష్ట్రాలకు తరలించిన మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం మద్దతు ధర లభిస్తుంది తెలియజేశారు, రైతుబాంధవుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మామిడి రైతుల పక్షాన నిలబడిన రైతులకు లబ్ధి చేకూరుస్తుందని తెలియజేశారు. ఈ సంవత్సరం అత్యధిక దిగుబడి రావడంతో మామిడి ధర తగ్గుముఖం పట్టింది. ఈ విషయాన్ని ముందే గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చిత్తూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి రైతులతో, పల్ప్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను సేకరించారు. దిగుబడి ఎక్కువ ఉండటంతో మామిడి పంటను పల్ప్ ఫ్యాక్టరీలు తక్కువ ధరకు అడుగుతున్నారని తెలుసుకున్న మరియు మంత్రి అచ్చెన్నాయుడు వెంటనే ఈ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు పల్ప్ ఫ్యాక్టరీలు కేజీ మామిడిని 8 రూ కొనాలని, 4 రూ సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు. కేజీ 12 రూ చొప్పున రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్లోని మామిడి రైతుల సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించి సబ్సిడి నగదులో 50:50 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగదును చెల్లించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. మామిడి రైతులకు క్వింటాకు రూ.1,490 ను కేంద్రం ప్రకటించింది. 50:50 నిష్పత్తిలో కేంద్రం, ఏపీ రాష్ట్ర ప్రభుత్వం మద్ధతు ధరను చెల్లించనున్నాయి. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కానుంది. ఈ విషయం ప మామిడి రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడిన కూటమి ప్రభుత్వానికి,కేంద్ర వ్యవసాయ శాఖ మం త్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సీఎం చంద్రబాబునాయుడు కి, మంత్రి అచ్చెన్నాయుడు కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# తక్షణమే అగ్రిగోల్డు భూముల మ్యుటేషన్ చేయాలి

### డిఆర్ఓ కే మోహన్ కుమార్



**చిత్తూరు,పెన్ పవర్ జులై 22**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అగ్రిగోల్డుకు సంబంధించిన ఆస్తులను వెంటనే మ్యుటేషన్ చేయాలని డిఆర్ఓ కే మోహన్ కుమార్ ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్లోని మంగళవారం డిఆర్ఓ ఛాంబర్ నందు అగ్రిగోల్డు భూములకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ..వి.కోట. ఐరాల,మండలాల్లో ఉన్న అగ్రిగోల్డ్ ఆస్తులు, చిత్తూరు,పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అగ్రిగోల్డు ఆస్తులు, వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులకు సంబంధించి భౌతిక ధృవీకరణ పూర్తిచేసుకుని రికార్డులు సిద్ధంగా ఉంచుకోవాలని, సబ్ రిజిస్టర్ విలువ, మార్కెట్ విలువ గుర్తింపు చేయాలని, అగ్రిగోల్డ్ ఆస్తుల మ్యుటేషన్ సంబంధించిన అంశాలపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం అగ్రిగోల్డ్ భూముల పరిస్థితి ఏంటి, ఆక్రమణలు, కోర్టు కేసులు,తదితర అంశాలకు సంబంధించి పరిశీలన చేయాలన్నారు. గురువారం సాయంత్రం లోగా వ్యవసాయ భూముల మ్యుటేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని తాహసీల్దార్లను ఆదేశించారు.జిల్లాస్థాయిలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా రిజిస్టర్,జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా ఐటి ఆఫీసర్, తిరుపతి సిఐడి, ఆరో ఓ ఆఫీసర్,చిత్తూరు, పలమనేరు మున్సిపాలిటీ కమిషనర్లు,ఐరాల, మరియు వి. కోట ఎమ్మార్వోలు మెంబర్లగా, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ పూర్తయిన తరువాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం పలు చర్యలు చేపడతారని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి డిఎస్పి రసూల్ సాహెబ్, జిల్లా రిజిస్టర్ కార్యాలయం ప్రతినిధి రాంప్రసాద్,డిడి,ఐ అండ్ పి ఆర్ వేలాయుధం, పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఐరాల ఎమ్మార్వో లోకేశ్వరి,వి.కోట ఎమ్మార్వో ఉదయ సంతోష్,డి సెక్షన్ సూపర్డెంట్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కంటి సేవలో రాష్ట్ర మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి.





**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, జూలై 22**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరస్వామి అమ్మవారి దర్శనార్థం మంగళవారం నాడు రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి విచ్చేసారు. వీరికి స్థానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ ఇ.ఒ టి. బాపి రెడ్డి ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం శ్రీ గురుదక్షిణ మూర్తి వద్ద స్వామి వారి శేశవస్తం, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం దేవస్థానం వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు తదితర పట్టణ నాయకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లి పొంగళ్ళ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కావలి – పెన్ పవర్ – (ఆర్సీ ఇంచార్జ్) జులై 22**

కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో జరిగిన అంకమ్మ తల్లి గ్రామ పొంగళ్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ముందుగా రుద్రకోట గ్రామస్తులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు.గ్రామస్తుల ఆహ్వానం మేరకు పలువురు ఇళ్లకు వెళ్లి మాటామంతి కలిపారు. దాదాపు 17 ఏళ్ల క్రితం తిరునాళ్ళు జరిగాయని, అంకమ్మ తల్లి ఆశీస్సులతో మరలా ఇప్పుడు జరుగుతున్నాయని తెలిపారు. అంకమ్మ తల్లి తిరునాళ్ళను ప్రతి సంవత్సరం పండుగ వాతావరణలో ప్రశాంతంగా చేసుకుంటూ అమ్మ ఆశీస్సులు పొందుతూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఉద్యోగ మేళాతో కుప్పం యువతకు మెండుగా ఉపాధిఅవకాశాలు

### 30కి పైగా ఉపాధి కల్పన కంపెనీలు -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**కుప్పం,పెన్ పవర్ జులై 22**

ఉద్యోగ మేళాతో కుప్పం యువతకు మెండుగా ఉపాధి అవకాశాలు అందనున్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.మంగళవారం కుప్పంలోని కడ కార్యాలయంలో మెగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ తో బాటు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడాపిడి వికాస్ మర్మత్ లతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కుప్పంలో ఇటీవల ఉపాధి కల్పనపై కేంద్రీకృతంగా చర్యలు తీసుకుంటూ,స్థానిక యువతకు అవకాశాలు కల్పించేందుకు ఉద్యోగ మేళాలు నిర్వహించ బడుతున్నాయని,ఈ చర్యలు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు దోహదపడుతుందన్నారు.ఈ జాబ్ మేళాకు జులై 21న ముందస్తు స్క్రీనింగ్ మరియు రిజిస్ట్రేషన్ పూర్తయిందని,22న ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయని,ఈ జాబ్ మేళాలో 30కి పైగా కంపెనీలు పాల్గొనగా 500కి పైగా ఖాళీలు వివిధ అర్హతలతో ఉన్న అభ్యర్థుల కోసం




అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ జాబ్ మేళాకు పదవ తరగతి,ఇంటర్మీడియట్, ఐటిఐ,డిప్లొమా,డిగ్రీ మరియు పీజీ చదివిన వారు అర్హులని, ఉద్యోగం పొందిన అభ్యర్థులకు 14వేల నుండి 60వేల రూపాయల వరకు వేతనం ఇవ్వనున్నారని తెలిపారు.ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ..కుప్పం నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రథమ లక్ష్యంతో, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు.

కడ పిడి మాట్లాడుతూ...కుప్పం నియోజకవర్గం నందు 300 మంది పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, మీరు చేసే ఉద్యోగం చిన్నదైన పెద్దదైన ఆత్మస్థైర్యంతో పనిచేయాలని యువతకు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం,డా. సురేష్ బాబు, శ్రీ రాజ్ కుమార్,ప్రముఖ కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులు, కడ అడ్వైసరీ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

# 4వ క్లస్టర్‌లో సుపరిపాలనలో ముందడుగు దిగ్విజయం

## బారి కేకు కట్ చేసిన ఎమ్మెల్యే -తెలుగు తమ్ముళ్లు సంబరాలు





**కావలి : పెన్ పవర్ - (ఆర్సీ ఇంచార్జ్) జులై 22**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో ముందడుగు డోర్ టు డోర్ కార్యక్రమం సోమవారంతో 4వ క్లస్టరీ లో స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సూచనలతో దిగ్విజయంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ కండ్లగుంట మధుబాబు నాయుడు, క్లస్టర్ కో ఇంచార్జి హజరత్, వార్డు ఇన్చార్జి లు, బూతు ఇన్చార్జులు పార్టీ నాయకులు మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తమ సూచనలతో అప్పజెప్పిన కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వర్తించిన ఇన్చార్జి లకు, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంకా ప్రతి క్లస్టరీలో కూడా శరవేగంగా సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఇన్చార్జిలు నాయకులు చేస్తున్నారన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో కూడా చెప్పిన మాట ప్రకారం టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సెక్స్ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం కి ఏ ఇంటికి వెళ్లినా కూడా ప్రజలు ఎంతో ఆదరిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసిపి అరాచక పాలన నుంచి బయటపడిన ప్రజలు ఈరోజు శ్రీరాముని పాలనలో ఆనందంగా ఉన్నారన్నారు. త్వరలోనే మరికొన్ని పథకాలను కూడా టిడిపి ప్రభుత్వం అమలు చేయబోతున్నారని చెప్పారు. కావలి నియోజకవర్గం లో నిరంతరం ప్రజలతోనే ఉంటూ వారికి ఏ సమస్య వచ్చినా తక్షణమే పరిష్కరిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలోనే కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, డ్రైనేజీ లు, కాలువలు నిర్మించడం జరిగిందన్నారు. కొన్నిచోట్ల రోడ్లు మరమ్మతులు పూర్తి చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. మరి కొన్నిచోట్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అవి కూడా త్వరలోనే ప్రారంభం చేస్తామని తెలిపారు. ఇప్పుడు ప్రజలు ఎంతో సంతోషంగా ప్రయాణం చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించబోతుం దన్నారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజాధనాన్ని కొల్లగొట్టి దోచుకుంటే కూటమి ప్రభుత్వం సంపదను సృష్టించుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,టిడిపి సీనియర్ నాయకులు 4వ క్లస్టర్ ఇంచార్జ్ కండ్లగుంట మధుబాబు నాయుడు, కావాలి 19వ వార్డు ఇంచార్జ్ ఏగూరి చంద్రశేఖర్, క్లస్టర్ కో ఇంచార్జ్ షేక్ హజరత్, గంగినేని వెంకటేశ్వర్లు,శానం హరి, కుందుర్తి కిరణ్, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు,అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# మరియాపురం చర్చికి విరాళం

**జనసేన నాయకుడు భోగినేని కాశీ రత్తయ్య...(గాంధీ)**



**సీతారామపురం పెన్ పవర్డజూలై 22**

చిన్ననాగంపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న మరియాపురం గ్రామంలో ఇటీవల నిర్మించిన నూతన చర్చిని మంగళవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మండల జనసేన నాయకుడు భోగినేని కాశిరత్తయ్య(గాంధీ) 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చర్చి నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్, ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు భోగినేని కాశీరావు ఆదేశాల ప్రకారం సీతారామపురం మండలంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మరియాపురం చర్చిని సందర్శించామన్నారు. భవిష్యత్తులో మరియాపురం చర్చికి సంబంధించి ఎటువంటి అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు తోట నవీన్, కొత్త జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మూల కండ్రిగ ఓ సూరమ్మ గుడిలో భారీ కుంభకోణం

### గణపతి ,సిద్దయ్య ,వీళ్లిద్దరిదే హవా

### దీని వెనుక కూటమి నాయకుల హస్తం ఉన్నట్లు ఆరోపణలు

### అయినవాళ్ళకు మంచం కానీ వాళ్ళకి లంచం

**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 22**

ఏర్పేడు మండలంలోని మూలకండ్రిగ ఓసూరమ్మ గుడిలో వారంలో ఒక్కరోజు మంగళవారం రోజున మందుబాబులు మద్యం ఆపేందుకు దారం రూపంలో దైవం మీద భక్తితో దారం కట్టుకోవడం జరుగుతుంది ఆ దారం విలువ ఎంతో తెలుసా ?100 నుంచి 150 రూపాయలు మధ్యలో ఉంటుంది అది లైన్ లో వెళ్లి కట్టుకున్న వారికి మాత్రమే మెయిన్ గేట్ ద్వారా వెళ్లి కట్టించుకునే వాళ్లకు మాత్రం 200 నుంచి 300 మధ్యలో ఉంటుంది అంటే దీని ఉద్దేశం బయట వందల కిలోమీటర్ల నుంచి వచ్చిన భక్తులు ఓవైపు క్యూ లైన్లో పడిగాపులు కాస్తున్నప్పటికీ లోకల్ వ్యక్తులు అధిక మొత్తంలో డబ్బు వసూలు చేస్తూ మెయిన్ గేటు ద్వారా లోపల కు పంపించడం జరుగుతుంది దీని వెనుక కూటమి నాయకుల హస్తం కూడా ఉన్నట్లు తెలుస్తుంది ఎవరైనా ఇదేమి అన్యాయం వందల కిలోమీటర్ల నుంచి వచ్చి గంటల సమయం క్యూ లైన్ లో వేచి ఉన్నాం మీరు ఇప్పుడు వచ్చిన వ్యక్తులను ఇలా పంపితే మేము తిరుగు ప్రయాణం 100 కిలోమీటర్లు చేయవలెను అని అడిగినప్పటికీ మేము లోకల్ రాజకీయ నాయకులం మాకు ఇష్టం వచ్చింది చేస్తాం మీరు ఎవరికి ఫోన్ చేస్తారో చేయండి మాకేం భయం లేదు అనే తీరులో ఆ గ్రామంలో ఇద్దరు వ్యక్తులు, (గణపతి) (సిద్దయ్య),ఆ గుడిలోపలికి చీమ వెళ్లాలన్న బయట రావాలన్న వారు ఇద్దరూ చెప్పిందే వేదం ఆ గుడిలో వారంలో ఒక్క దినం వేళ్ళ సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నారు ఓ సూరమ్మ గుడికి వారంలో ఒక దినం ఆదాయం అంతో ఇంతో కాదండోయ్ లక్షల్లో వస్తుంది ఈ డబ్బు ఎవరికి చేరుతుంది లోకల్ నాయకులు తింటున్నారా గుడిలో అర్చకులు తింటున్నారా లేదా ప్రభుత్వానికి చేరుతుందా తెలియని పరిస్థితి ఇక్కడ అధికారులు ట్రాఫిక్ కి అంతరాయం లేకుండా ఉండుట కొరకు ఇద్దరు సెక్యూరిటీ గార్డులను నియమించినప్పటికీ వారి పనిలో వారు నిమగ్నం అయినప్పటికీ ఇక్కడ లోకల్ నాయకులు కొందరు అనధికారిగా నడిరోడ్డు



మీద వాహనాలను ఆపి మీరు క్యూలైన్లో ఎందుకు వెళ్తారు మిమ్మల్ని డైరెక్టుగా తీసుకువెళ్తాం అని కొందరు బయట నుంచి విచ్చేసిన భక్తుల నుంచి వందల నుంచి వేలల్లో వసూలు చేస్తూ చలామణి అవుతున్నారు వీరిపై చర్యలు తీసుకునే నాథుడే లేకపోయా ఇప్పటికైనా సంబంధం అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి దీని వెనుక గల కారణం తెలుసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని అలాగే గుడిని ఎండోమెంట్ డిపార్ట్మెంట్ కి అనుసంధానం అయ్యేలా చూడాలని స్థానికులు వాహనదారులు భక్తులు కోరుతున్నారు.

# కాణిపాకం భక్తిశ్రద్ధలతో ప్రదోష



**కాణిపాకం/పెన్ పవర్/జూలై 22**

కాణిపాకందేవస్థానంఅనుబంధదేవాలయమైన మణికంఠేశ్వర స్వామి వారి పూజ ఆలయము లో మంగళవారం సాయంత్రం ప్రదోషకాల పూజజసందర్భంగా వైభవంగా స్వామివారి మూలవిరాట్ మరియు నందీశ్వరుడుకి ఏకకాలంలో ప్రత్యేక అభిషేకములు, ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సూపరిడెంట్ కోదండపాణి, అర్చకులు,వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న సిబ్బందికి ఘన వీడ్కోలు.



**బోగోలు : పెన్ పవర్- జులై 22**

బోగోలు మండల పరిధిలోని కోవూరుపల్లి సచివాలయంలో 5 సంవత్సరాలు పనిచేసి ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీపై వెళ్తున్న మహిళా పోలీస్ కె.మౌనిక, అగ్రికల్చర్ అసిస్టెంట్ పి.సుధీర్, ఏఎన్ఎం డి.అనిత, సర్వేయర్ అసిస్టెంట్ కె సురేష్ ను తెలుగుదేశం పార్టీ కోవూరుపల్లి క్లస్టర్ ఇంచార్జ్ ఇందుపూరి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎస్ రాజగోపాల్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కోవూరుపల్లి గ్రామ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ యం శ్యాం సుధాకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి భారతి, పంచాయతీ సెక్రెటరీ బి కృపమై, ఏఎన్ఎం అమల తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీ హయం లోనే ముస్లిమ్ మైనారిటీ ల అభివృద్ధి





**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జులై 22 :**

మంగళవారం తిరుపతి పట్టణంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ముస్లిమ్ మైనారిటీలు తిరుపతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు టిడిపి పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ శ్రీకాళహస్తి మైనారిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు మరియు పూలదండలతో సన్మానించారు. ఈ సందర్భంగా మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం టిడిపి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ముస్లిమ్స్ అభివృధి కోసం ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో కూడా టీడీపీ అధినేత అనేక కార్యక్రమాలు చేసినట్టు గుర్తు చేశారు. తాజాగా ప్రత్యేక మైనారిటీ యూనివర్సిటీ ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం గొప్ప వరం అన్నారు. హజ్ హౌస్ నిధులు మైనారిటీ సబ్సిడీ లోన్లు. ఇమాములకు మౌజన్ల కు వేతనం. అనేక సంక్షేమ పథకాలు ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోని ముస్లిమ్ మైనారిటీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఎక్కవ మంది ముస్లిం మైనారిటీ పిల్లలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాకిర్ అలీ. ఖాదర్ భాషా. జిలాని భాష. షఫీ. అస్మత్ మస్తాన్, కరీం. ఫ్రూట్ మీర్జా. అబ్దుల్ కరీం. జహీర్. మీర్జా. నయీమ్. ముజీబ్. తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు,బాలికల మిస్సింగ్ లపై

# ప్రత్యేక దృష్టిసారించాలి

### శక్తి యాప్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి

### జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు



**చిత్తూరు, పెన్ పవర్ జులై 22**

మహిళలు,బాలికలు మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం మహిళల భద్రతపై అనంతపురం రేంజ్ అధికారులతో ఐజి బి.రాజకుమారి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ వివిధ అంశాలపై డిఎస్పీలు సిఐలతో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో వివిధ ప్రాంతాలలో మహిళలు , బాలికలు తరచూ మిస్సింగ్ కేసులు నమోదవుతున్నాయని. ఇలాంటివి పునరావతం కాకుండా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అలాగే మహిళల ట్రాఫికింగ్, ప్రేమవ్యవహారాలు, కుటుంబ సమస్యలు వంటి కారణాలపై స్పష్టత తీసుకురావాలన్నారు. ప్రతి కేసును ఒక మానవీయ కోణంలో పరిశీలించి,బాధితుల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళల రక్షణ భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించి మహిళలు,యువతుల్లో అవగాహన తీసుకు రావాలని ఆయన సూచించారు. లైంగిక నేరాల చరిత్ర కలిగిన వ్యక్తులపై షీట్‌లు తెరచడం ద్వారా వారిపై కంట్రోల్ పెట్టాలని, పునరావృత నేరాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. వారి వాహనాలు,నివాస ప్రాంతాల పై నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలలో మహిళల భద్రతపై ఉన్న అభిప్రాయాన్ని తెలుసుకునే ప్రయత్నంగా పర్సెప్షన్ ట్రాకింగ్ నిర్వహించాలన్నారు. మహిళలు పోలీసులపై ఎంత విశ్వాసం కలిగి ఉన్నారో,వారి భద్రతపై వారు ఎలా భావిస్తున్నారో తెలుసుకునేలా ఫీడ్‌బ్యాక్ మెకానిజం ఏర్పాటుపై చర్చ జరిగింది.మహిళలపై నేరాలు,వేధింపులు వంటి అంశాలపై గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో శక్తి టీమ్స్ భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు.స్కూల్స్, కాలేజీలు,బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రదేశాల్లో ప్రజల్లో చైతన్యం పెంచేలా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు,సీఐలు పాల్గొన్నారు.

## మాజీ మహిళా మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే భాను ప్రకాష్ ను అరెస్ట్ చేయాలి

### నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి



**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 22**

రాష్ట్ర మాజీ మహిళా మంత్రి రోజాపై అనుషిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ను వెంటనే అరెస్ట్ చేయాలని వైసీపీ మహిళా రాష్ట్ర కార్యదర్శి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె తన కార్యాలయంలో స్వర్ణ కెరటాలు ప్రతినిధితో మాట్లాడారు. మహిళలకు మంచి చేస్తాం అని ప్రగల్బాల పలుకుతున్న కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది కూటమి పాలనలో మహిళలపై అగాయిత్యాలు పెరిగిపోయాయి అని తెలిపారు. కూటమి ప్రజా ప్రతినిధులు పరుష పదజాలంతో దూషిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.గత 13 నెలలుగా కూటమి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా, మాజీ మహిళా మంత్రి రోజా మనోభావాలు దెబ్బతీసేలా పరుష పదజాలంతో ఎమ్మెల్యే భాను ప్రకాష్ గాలి మాటలతో దూషిస్తూ చేస్తున్న వికృత చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని త్వరలో గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.మహిళ అని చూడకుండా రోజా వ్యాంపుకు తక్కువ, హీరోయిన్ కు ఎక్కువ అని సంబోదించిండాన్ని ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వారాచకాలను ప్రజలు గమనిస్తున్నారని,కూటమి ప్రభుత్వం నేర్పిస్తున్న సంస్కృతిని రాబోయే ప్రభుత్వాలు అనుసరించి తీరుతాయని తెలిపారు.పరుష పదజాలంతో మహిళల మనోభావాలను దెబ్బతీస్తున్న కూటమి ప్రభుత్వ నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పి తీరుతారని హెచ్చరించారు.రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోను అమలు చేసి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం ఆలోచన ఉండాలన్నారు. ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడంతో పాటు,మాజీ మహిళా ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులపై అనుషితి వ్యాఖ్యలు చేస్తున్న కూటమి పాలకులకు త్వరలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మామిడి రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## జిల్లాలో గుజ్జు పరిశ్రమలు విధిగా టన్నుకు రూ. 8వేలు చెల్లించాల్సిందే!

## చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు -చిత్తూరులో ఘనంగా జాతీయ మామిడి దినోత్సవ వేడుకలు

**చిత్తూరు,పెన్ పవర్ జులై 22**

మామిడి రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, జిల్లాలోని తోతాపూరి మామిడి కి ప్రభుత్వ మద్దతు ధర నాలుగు రూపాయలతో పాటు గుజ్జు పరిశ్రమలు 8రూపాయల కలిపి 12 రూపాయలను మామిడి రైతులకు చెల్లించాలని, లేని పక్షంలో ఫ్యాక్టరీల పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చిత్తూరు,పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్ లు స్పష్టం చేశారు. మంగళవారం చిత్తూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ మామిడి దినోత్సవ వేడుకలను జిల్లా మామిడి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడు లేనివిధంగా ఈ ఏడాది మామిడి రైతు సంక్షేమాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని,దీన్ని దృష్టిలో ఉంచుకొని మామిడి రైతుల శ్రేయస్సు కోరి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం జరిగింది అన్నారు. దీంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం తోతాపూరి మామిడి కి నాలుగు రూపాయలు ప్రోత్సాహ ధరను ప్రకటించిందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మామిడి గుజ్జు పరిశ్రమ యజమానులతో ప్రత్యేకంగా చర్చించి ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు అదనంగా ఎనిమిది రూపాయలు తో కలిపి 12 రూపాయలు చెల్లించాలని నిర్ణయించమన్నారు. అయితే అనేక ఫ్యాక్టరీలో ఈ నిర్ణయాన్ని కాలరాశి రైతులను దగా చేయడం మంచిది కాదన్నారు. రైతుకు ప్రోత్సాహ ధర తో పాటు ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన 8 రూపాయలను కచ్చితంగా చెల్లించాలని లేనిపక్షంలో ఆ ఫ్యాక్టరీల మనుగడ ఉండదన్నారు. జిల్లాలో ఏ పార్టీ అయితే రైతుకు 12 రూపాయలు చెల్లిస్తుందో ఆ ఫ్యాక్టరీలకే ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సంబంధించి 260 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. రైతులు కూడా పరిస్థితుల అనుకూలంగా పంట సాగులో మెలికలు పాటించాలని, జిల్లాలో చిన్న గుజ్జు పరిశ్రమ ఏర్పాటుకు రైతులు మక్కువ చూపాలన్నారు. అప్పుడే మామిడికి గిట్టుబాటు ధర సాధ్యమవుతుందన్నారు. కొన్నిచోట్ల రాంపుల వద్ద రైతులకు అతి స్వల్పంగా రెండు రూపాయల నుంచి మూడు రూపాయలు వరకు ఇచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం



మామిడి రైతులు నష్టపోకూడదన్న ఉద్దేశంతో నాలుగు రూపాయలను ప్రోత్సాహ ధర నిర్ణయించిందని తెలిపారు. అయితే కొందరు రాజకీయం కోసం అవగాహన లోపంతో ప్రభుత్వం పై నిందలు వేయడం భావ్యం కాదన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతుల్లో కూడా పంటల సాగు విధానంలో మార్పు రావాల్సిందన్నారు. ప్రతి రైతు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. అప్పుడే తమ పంటకు గిట్టు బాటు ధర దక్కుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్ణయించిన ధరను ప్రతి ఫ్యాక్టరీ యజమాని రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటుకు రైతులు మక్కువ చూపితే భవిష్యత్తులో మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఇందుకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించడం జరుగుతున్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం జాతీయ మామిడి దినోత్సవం సందర్భంగా రైతుకు తీపి అందించిందని, క్వింటాలు తోతాపురి మామిడి కి 14వేల,90 రూపాయల మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. హార్టికల్చర్ డిడి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో సైతం జాతీయ మామిడి దినోత్సవ వేడుకలను నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. చిత్తూరుజిల్లా తోతాపురి మామిడికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అయితే ఏడాది కొంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. విస్తీర్ణం పెరిగిపోవడం ఉత్పత్తికి అనుగుణంగా వినియోగం పెరగకపోవడంతో ఏడాది మామిడి రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. ముఖ్యంగా జిల్లా రైతాంగం ప్రత్యామ్నాయ పంటల సాగుపై మక్కువ చూపడం మంచి దన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఇతర పంటలకు కూడా వర్తింప చేస్తారని ఈ విషయాన్ని రైతులు గుర్తించాలన్నారు. ముఖ్యంగా తోతాపురి పంట సాగును తగ్గించి టేబుల్ రకాలపై దృష్టి పెట్టాలన్నారు. రైతులు సాంకేత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఏపీ రైతు సంఘం నేత రామానాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం మామిడి రైతుల పట్ల చిన్నచూపు చూస్తుందని. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్ణయించిన 12 రూపాయల ధరను విధిగా ప్రతి ఫ్యాక్టరీ చెల్లించాల్సి ఉన్నా అనేక ఫ్యాక్టరీలు చెల్లించడం లేదన్నారు. ప్రధానంగా జిల్లాలో రైతులు మామిడి పంటకు క్రిమిసంహారక మందులను వినియోగించడం వల్ల ఈ మామిడి గుజ్జును జ్యూస్ ఫ్యాక్టరీలు తిరస్కృస్తున్నాయని తెలిపారు. ఆర్గానిక్ పంటల సాగు పై రైతులు ఆసక్తి చూపాలన్నారు. రైతుల్లో ఐక్యత ఉండాలని క్రిమిసంహారక మందులు వినియోగం తగ్గించాలని,పంట మార్పిడికి శ్రీకారం చుట్టాలన్నారు. జిల్లా మామిడి సంక్షేమ సంఘం కన్వీనర్ జనార్ధన్ మాట్లాడుతూ.. జిల్లాలో జీవనదులు లేకపోవడంతో బావులు బోర్లు పైనే రైతులు ఆధారపడి మామిడి పంటను సాగు చేస్తున్నారని,అయితే ప్రతి ఏడాది అనేక క్లిష్ట పరిస్థితులు ఎదురవడంతో మామిడి కాయలను రోడ్డుపై పడవేయాల్సిన దుస్థితి వస్తున్నట్లుఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతు కష్టాలను చూసి నాలుగు రూపాయలను ప్రోత్సాహ ధరను ప్రకటించడం గొప్ప విషయమని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్ణయించిన ధరలను అనేక ఫ్యాక్టరీలు ఇవ్వడం లేదని,ఇలాంటి ఫ్యాక్టరీలపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికార యంత్రాంగం దీనిపై దృష్టి పెట్టి ప్రతి రైతుకు 12 రూపాయలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు సంఘం నేత ఆనంద నాయుడు మాట్లాడుతూ.. ధరలను రైతుల నిర్ణయించే పరిస్థితి రావాల్సిన అవసరం ఉందన్నారు . ఇందుకోసం రైతుల్లో ఐక్యత ఉండాలన్నారు. రైతుల సంక్షేమం కోసమే ప్రత్యేకంగా సంఘాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్,చిత్తూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్ర ప్రకాష్, మాజీ ఎంపీపీ జయచంద్ర నాయుడు, రైతు సంఘాల నేతలు హరిబాబు చౌదరి, మునీశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, హేమలత,వెంకటాచలం భాస్కర్ రెడ్డి,ఉమాపతి నాయుడు,సందీప్, మునిరత్నంనాయుడు, సంజీవరెడ్డి,మురళి, పలువురు నేతలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాల పంపిణీ

**అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం...**



**సీతారామపురం పెన్ పవర్ జులై 22**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న తరుణంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల టిడిపి కోఆర్డినేటర్ చింతల శ్రీను సూచన ప్రకారం సీతారామపురం బస్టాండ్ సెంటర్ పరిధిలో ఇంటింటికి తిరగి ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురించి తెలియజేస్తూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల టిడిపి తెలుగు యువత నాయకుడు పసుపులేటి వికాస్ బాబు (విక్కీ), టిడిపి సీనియర్ నాయకుడు నెలటూరి జాషువా లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి జిల్లాలో మొట్టమొదటి స్థానంలో నిలపాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని అందరూ కొనియాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు షేక్ బాబు, జమ్మలమడుగు ఇజ్రాయిల్, తోట మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# 65 సం..నిండిన వృద్ధులు, వికలాంగుల ఇళ్ల వద్దకే సరుకులు పంపిణీ చేయాలి

**తాహసిల్దార్ పి. శ్రావణ్ కుమార్**



**కావలి : పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్ ) జులై 22**

కావలి పట్టణం మరియు మండల పరిధి లోని చౌక దుకాణం డీలర్లు సకాలంలో డీడీలు చెల్లించి సహకరించాలని తాహసిల్దార్ పి. శ్రావణ్ కుమార్ తెలిపారు. కావలి పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం కావలి పట్టణం మరియు రూరల్ పరిధిలోని రేషన్ షాపుల డీలర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ 65 సంవత్సరాలు నిండిన వృద్ధులు, వికలాంగుల ఇళ్ల వద్దకే ప్రతి నెల 26వ తేదీ నుండి సరుకులు సరఫరా చేయాలని సూచించారు. ప్రతినెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి రేషన్ సరుకులు సక్రమంగా అందజేయాలన్నారు. రేషన్ షాప్ నిర్వాహకులు ప్రతి నెల క్రమం తప్పకుండా డీడీలు చెల్లిస్తూ రేషన్ షాపులకి వచ్చే ఖాతాదారుల పట్ల మర్యాదగా మెల్లగాలన్నారు. ఫిర్యాదులు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దార్ విజయమ్మ , డి.టి. వి.వి మురళీధర్ రాజు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ రావు, రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు.

# సాంబయ్యపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 22**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణంలో ప్రారంభించింది ఈ నేపథ్యంలో నేడు శ్రీ కాళహస్తి నియోజకవర్గం లోని తొట్టంబేడు మండలం సాంబయ్య పాలెం నందు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ రె పాల్గొని ఇంటింటికి ప్రచారం సాగించారు. సందర్భంగా పలువురు ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో వివక్షను ఎదుర్కొన్నామని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో 'సూపర్ 6' పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు. బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పిస్తున్నారు. ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# స్మార్ట్ మీటర్లను అడ్డుకోండి

## వామపక్ష, ప్రజా సంఘాల పిలుపు



**శ్రీకాళహస్తి- పెన్ పవర్, జూలై 22**

గత ప్రభుత్వంలో చేదైన స్మార్ట్ మీటర్లు..నేడు తీపెలా అయ్యాయో కూటమి నేతలు చెప్పాలని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సామాన్యులకు షాక్ ఇచ్చి, అదానీకి మేలు చేకూర్చే స్మార్ట్ మీటర్లను ఎక్కడికక్కడ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం వామపక్ష, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆగస్టు 5న వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలో ప్రజలంతా పాల్గొనాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య కోరారు. స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలంటూ యువగళం పాదయాత్రలో చెప్పిన లోకేష్ ఇప్పుడు నోరుమెదపకపోవడం ప్రజల్ని మోసం చేయడమేనని అన్నారు. ట్రూ అప్ చార్జీలు అదనపు చార్జీలు, స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల బిగింపుతో రానున్న రోజుల్లో విద్యుత్ రంగం మొత్తం అదానీ చేతుల్లోకి వెళుతుందని హెచ్చరించారు. గృహ, వ్యవసాయ అవసరాలకు విద్యుత్ ను కొని వాడుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే జరిగితే మరో విద్యుత్ ఉద్యమం తప్పదన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రొడ్డా గోపి, సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, అన్వర్ బాషా, లాల్ బాషా, కుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఎస్‌ఎం షరీఫ్, జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, ఎస్టీకే నగర్ పరిరక్షణ కమిటీ సభ్యులు గోవిందయ్య, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి పెద్దిరెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 22**

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డిని తిరుపతిలోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి శాలువాలు కప్పి పుష్ప కు చాలా అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కిలివేటి సంజీవయ్య. వెంట వైసిపి రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, ఓజిలి మండల వైసీపీ అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తోపుడుబండ్ల వ్యాపారస్తులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

2014 పార్లమెంట్ చట్టం ప్రకారం వీధి వ్యాపారులకు రక్షణ కల్పించాలి.

**పోలీసులు పిటి కేసులు పూర్తిగా రద్దు చేయాలి. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి డిమాండ్.**

**తిరుపతి/ పెన్ పవర్/ జూలై 22**

తోపుడుబండ్ల వ్యాపారస్తులు సిఐటియు అనుబంధ సంఘం నగర 7వ నగర మహాసభలు నేడు మంగళవారం వేమన విజ్ఞాన కేంద్రంలో నిర్వహిచారు నేడు ఉదయం 10 గంటలకు పాత మున్సిపల్ కార్యాలయం నుండి వేమన విజ్ఞాన కేంద్రం వరకు తోపుడుబండ్ల వ్యాపారస్తులు నగర మహాసభలను జయప్రదం చేయాలని వారి సమస్యలు పరిష్కారం చేయాలని నినాదాలు చేస్తూ పాత మున్సిపల్ కార్యాలయం నుండి యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రం వరకు ప్రదర్శన నిర్వహించారు ప్రదర్శన అనంతరం పి బుజ్జి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తోపుడుబండ్ల వ్యాపారస్తుల సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయని వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని వీరికి 2014లో పార్లమెంట్ చేసినటువంటి చట్టం ప్రకారం రక్షణ కల్పించాలని అన్నారు ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోయినా నీతి నిజాయితీగా కష్టపడి, వారి స్వయం శక్తితో వారి శ్రమను నమ్ముకుని జీవనం గడుపుతున్నా వారికి మున్సిపాలిటీ నుండి చట్టం ప్రకారం వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ డిమాండ్ చేసారు. పోలీషులు ట్రాఫిక్ కు ఇబ్బంది అనే పేరుతో అక్రమంగా పిటి కేసులు బణాయించడం 550 రూపాయలు జరిమానాలు వేయడం ద్వారా రాసిన జరిమానా చెల్లించడానికి కోర్టుకు వెళ్లి రోజు మొత్తం పడిగాపులు కాయల్సి వస్తుందని దీనివల్ల ఆరోజు కూలి మొత్తం పోగొట్టుకోవడం జరుగుతుంది. కనుక వెనటనే అక్రమంగా రాస్తున్న పిటి కేసులను తక్షణమే పూర్తిగా రద్దు చేయాలనీ లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని మహాసభల సందర్బంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు టి సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి మాధవ్, సిఐటియు నేతలు కే





వేణుగోపాల్,పి చిన్న, బాదుల్లా, వాసు, ప్రజానాట్యమండలి కన్వీనర్ ఎం రాజు, హాకర్స్ యూనియన్ నాయకులు ప్రసాద్, రామానుజులు, దాము, మురళి, మునిరత్నం, శోభ, మంజుల, వెన్నెల, శ్రీను, రియాజ్, మాధవి, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.





# సుందరీ కరణంగా కావలి తాసిల్దారి కార్యాలయం

## ఆహ్లాదకరంగా మొక్కలు నిరంతరం త్రాగునీరు సౌకర్యం.

## ప్రజల మన్ననలు పొందుతున్న కావలి తాసిల్దార్ శ్రావణ్ కుమార్.









**కావలి పెంపవర్ జులై 22**

కావలి పట్టణము ఎమ్మార్వో కార్యాలయం, కార్యాలయఆవరణలోనే సబ్ రిజిస్టర్ ఆఫీస్, మరియు రూరల్ పోలీస్ స్టేషన్ ఆ ప్రక్కనే కావలి కారాగారంఉంది. కావలి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సుమారు రోజుకి కొన్ని వందల మంది ఈ ప్రాంగణంలోకి వస్తూ పోతుంటారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు అయితే ఏదో ఒక పనిమీద తాసిల్దార్ కార్యాలయానికి రిజిస్టర్ ఆఫీస్ కి ప్రజలు పోలీస్ స్టేషన్ కి అనేకమంది వివిధ పనుల మీద రావడం జరుగుతుంది. గతంలో ఉన్న తాసిల్దార్ కార్యాలయం ఏ విధంగా ఉందో ప్రస్తుతం ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన తాసిల్దారుగా శ్రవణ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి వర్షం వస్తే ఈ కార్యాలయానికి గొడుగు పట్టాల్సిందే ఎందుకంటే లోపల చినుకుపడ్డ వర్షపు నీరు కార్యాలయం మొత్తం నీటితో నిండిపోతుంది. అటువంటిది ఈ కార్యాలయానికి బాధ్యతలు తీసుకున్న ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ కార్యాల ప్రాంగణం పై కప్పుని పూర్తిగా వర్షం రాకుండా, చినుకులు పడినప్పటికీ కార్యాలయంలో రాకుండా ప్లాస్టిక్ కప్పుతో చుట్టూ కప్పడం జరిగింది. అలాగే ఎన్నో సంవత్సరాల నుంచి ఎంతోమంది ఎమ్మార్వోలు మారుతున్నప్పటికీ కార్యాలయం ముందు ఉన్న బావిని ఎవరు పట్టించుకోలేదు అటువంటిది తను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని బావిలో ఉన్న పూడికను మొత్తం తీసివేసి శుభ్రంగాబ్లీచింగ్తో కడిగి నీటిని శుద్ధి చేయడం జరిగింది. అలాగే అ బావి చుట్టుపక్క ఫెన్సింగ్ వేసి ఆవరణలో చెట్లు, పూల మొక్కలు నాటి అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతంలో నుంచి వచ్చే ప్రజలకు నిరంతరము త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించడం కూడా విశేషం. అలాగే తాసిల్దారి కార్యాలయంలో మరుగుదొడ్లకు మహిళా ఉద్యోగులు చాలా ఇబ్బందికరంగా తయారైంది. అది గ్రహించిన తాసిల్దార్ మరుగుదొడ్లను ఆ ప్రాంతంలోనే నూతనంగా నిర్మించి ప్రజలందరి చేత మరియు తను పనిచేస్తున్న కార్యాలయం సిబ్బంది చేత తన మంచితనాన్ని నిరూపించుకున్నారు. అలాగే కావలి నియోజకవర్గం ప్రజలు ఎంతో సంతోషంగా దాహం అయినప్పుడు త్రాగునీరు త్రాగి అక్కడ కొద్దిసేపు సేద తీర్చుకోవడం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎంతో హాయిగా ఉంటూ ఇలాంటి ఎమ్మార్వో ఇంకా ఉన్నారా.... అని ఆయన్ని ఎంతగానో ప్రజలు అభినందిస్తున్నారు. అంతేకాకుండా ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేస్తున్న మహిళలు మరియు సిబ్బంది కూడా ఎంతో మంచి స్నేహ పూర్వకంగా మెలుగుతూ ఎమ్మార్వో దగ్గరకు వచ్చిన ప్రతి ఫిర్యాదుదారునికి సమస్యను ఏదో తెలుసుకొని సహాయం చేయాలని ఉద్దేశంతో వారికి ఆ సమస్య ఏ విధంగా పరిష్కరించాలో తెలుసుకొని అవసరమైతే ఉన్నత అధికారులకు ఫోన్ చేసి వారి పరిమిషన్ తీసుకొని వచ్చిన ఫిర్యాదుదారునికి సకాలంలో సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడం కూడా విశేషం. అలాగే విద్యార్థిని విద్యార్థులకు ఆదాయము, కుల ధ్రువీకరణ మరియు ఇతర సర్టిఫికెట్లు కూడా ఎక్కడ ఆలస్యం కాకుండా త్వరగా ఆ సర్టిఫికెట్లను సకాలంలో విద్యార్థిని, విద్యార్థులకు అందించేందుకు తోడ్పాటును అందిస్తున్నారు. కావలి పట్టడానికి ఒక మంచి తాసిల్దారి రావడం ప్రజలకు గ్రామీణ ప్రాంతాల వారికి ఎంతో సంతోషంతో ఉన్నట్లు సమాచారం. అలాగే కావలి ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ ను కావలి పట్టణ ప్రజలు, ప్రజా సంఘాలు స్వచ్ఛంద సేవ సంస్థలు, అభినందించడం విశేషం.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహణ ఏవో షేక్ .మహమ్మద్





**పెన్ పవర్, కంభం జూలై 22**

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పిస్తూ ఆయా గ్రామాల్లో రైతులు వ్యవసాయ సూచనలను పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్. మహమ్మద్ కోరారు. కంభం మండలంలోని కందులాపురం ఔరంగాబాద్ గ్రామాలలో మంగళవారం పర్యటించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మహమ్మద్ రైతు లందరూ పంటలకు భీమా చేయించు కోవాలని చెప్పారు. మన జిల్లాలో ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం క్రింద 6 పంటలు, వాతావరణం భీమా కింద ప్రత్తి పంటను నోటిఫై చేయడం జరిగిందని. మొత్తం 7 రకాల పంటలకు భీమా చేయించు కోవడానికి అవకాశం ఉందని తెలిపారు.అవి1.వరి పంటకు ఆగస్టు 15 వరకు,మిరప, మినుము,నూగు, సజ్జ, కంది పంటల కు ఈ నెల 31 వరకు బత్తాయి,మామిడి జామ,టిష్యూ కల్చర్ అరటి పండ్ల తోటలకి 40% రాయితీ మరియు హైబ్రిడ్ కూరగాయల సాగు కి 50% మరియు శాశ్వత కూరగాయల పందిరి లకు 50% రాయితీ పై మరియు వ్యక్తిగత నీటి కుంటలకి 50%రాయితీ పై పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు . ఈ కార్యక్రమానికి గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో అడక స్వాములు



**మద్దిపాడు మండలం దొడ్డవరం పెన్ పవర్ జూలై 22**

మద్దిపాడు మండలం దొడ్డవరం గ్రామం 130వ వార్డు దాసరిపాలెం లో మంగళవారం ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అడక స్వాములు మరియు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వడ్డెంపూడి శ్రీనివాసరావు కలిసి గడపగడపకు తిరిగి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రెటరీ కుంచాల శ్రీనివాసరావు వార్డ్ నెంబర్లు కాట్రగడ్డ సుబ్బారావు భీమవరపు వెంకటరావు మరియు జక్కుల చంద్రశేఖర్ బీసీ సెల్ అధ్యక్షుడు మూరబోయిన సురేష్ బాబు మాజీ ఎంపీటీసీ కొత్త సుమన్ వల్లెపు సాయికుమార్ మద్దులూరు వెంకట్రావు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ 15 వ మహాసభ!






**కావలి పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్ ) జులై 22**

కావలి డిపో ఏ.పి.ఎస్. ఆర్.టి.సి. స్టాఫ్%ఇ% వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్.డబ్ల్యూ.ఎఫ్) 15 వ మహాసభ మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆర్.టి.సి.ప్రాంగణం లో ఎస్.డబ్ల్యూ.ఎఫ్. పతాకాన్ని డిపో అధ్యక్షులు డి. ఆర్.రెడ్డి. ఆవిష్కరించారు. అనంతరం అయన అధ్యక్షతన రెడ్ క్రాస్ భవనంలో మహా సభ ప్రారంభమయ్యింది. కార్యదర్శి సి. హెచ్. వెంకటేశ్వర్లు డిపో కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాలు, కార్యక్రమాలతొ కూడిన కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. సభ్యులు ఏకగ్రీవంగా నివేదికను ఆమోదించారు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాయకులు, కట్టా సుబ్రహ్మ ణ్యం, రీజినల్ నాయకులు నాగేంద్రప్రసాద్ లు ముఖ్యఅతిధు లుగా, వి మల్లికార్జునరావు విశిష్ట అతిధిగా పాల్గొని రాజకీయ రిపోర్ట్ ను అందజేశారు. అనంతరం వి.వెంకయ్య గౌరవాధ్యక్షులుగా,వి. వి. రెడ్డి అధ్యక్షులుగా సి. హెచ్.వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా,యు. మధు కోశాధికారిగా 15 మందితో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో ఉపాధ్యక్షులుగా పి. సి. మాతయ్య, టి. రోశయ్య, ఏ.సి.వి. కుమార్, ఎన్. మాల్యాద్రి, సహాయ కార్యదర్శులుగా షేక్. కాలేషా,జె. మల్లికార్జున,పి. హజరత్, ఎస్. కే. ఏ. వలీ,ఎస్. కే. జి. అల్లా బాషా,కమిటీ సభ్యులుగా ఎన్. లక్ష్మి,సి. హెచ్. ప్రమీలఎన్నికయ్యారు.గారేజ్ కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా ఏ. వెంకటేశ్వర్లు, ఎస్. కే. మీరా మొహిద్దీన్,ఎస్. కే. గౌస్ బాషాలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో డిపో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో డిజిటల్ క్లాస్ రూమ్‌ను

# ప్రారంభించిన సినీనటి మంచు లక్ష్మి





**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 22**

నాయుడుపేట పట్టణంలోని రాజగోపాల్ పురం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం టీచ్ ఫర్ చేంజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రముఖ సినీనటి మంచు లక్ష్మి ప్రారంభించారు.తొలుత పట్టణంలోని అమరా గార్డెన్ లో ఉన్న తల్లి ఆమె స్మృతి వనంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి తల్లికి మంచు లక్ష్మి నివాళు లర్పించారు. అనంతరం డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడం కోసం టీచ్ ఫర్ చేంజ్ ఫౌండేషన్ ద్వారా ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాల్లో 320 పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు.తన అమ్మమ్మ స్వగ్రామమైన నాయుడుపేట పట్టణంలో డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నాన బాల సుబ్బారావు,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్,టిడిపి నేత జువ్వలపాటి మస్తాన్ పలువురు విద్యాశాఖ అధికారులు మంచు లక్ష్మి కి శాలువాలు కప్పి,పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గంగవరం తహసీల్దార్‌గా రేఖ బాధ్యతల స్వీకరణ



**పలమనేరు పెన్ పవర్ జులై 22**

గంగవరం మండల తహసీల్దార్ గా రేఖ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ తహసీల్దార్ గా పనిచేసిన మాధవరాజు చిత్తూరు కలెక్టరేట్ కు బదిలీపై వెళ్లారు. జిల్లాలోని ఎస్.ఆర్.పురం నందు తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రేఖ డెప్యూటేషన్ పై గంగవరం మండలానికి వచ్చినట్లు తెలిసింది. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమె మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన మండల ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆమె అన్నారు.ఈసందర్భంగా పలువురు రెవెన్యూ అధికారులు ఆమెకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**పలమనేరు పెన్ పవర్ జూలై 22**

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి చిత్తూరుజిల్లా కార్యదర్శి రామచంద్రయ్య,ఏఐటి యూసి జిల్లా నాయకులు నాగరాజు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం పట్టణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం బాపూజీ పార్కులో నిర్వహించిన సమావేశానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ..మున్సిపల్ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులను కిందిస్థాయి అధికారులు నిత్యం వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ జనాభాకు తగ్గట్టు కార్మికులు లేకపోవడంతో పనిభారం ఎక్కువై ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తడిచెత్త పొడిచెత్త సేకరించడం మాకు వ్యతిరేకం కాదని ప్రజల నుండి వస్తే కదా తడి చెత్త ఇవ్వడానికి అని అన్నారు.కార్మికులకు పనిముట్లు ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని, ట్రాక్టర్ సమయానికి రాక పోవడంతో చెత్త పోయడానికి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, ఉన్నటువంటి డంపర్ భిన్స్ ను తొలగిస్తే చెత్తంతా రోడ్లోపడి అపరిశు భ్రంగా ఉంటోందన్నారు. కమర్షియల్ ఏరియా, స్లమ్ ఏరియాలను సమాంతరంగా చూస్తున్నారని మినీ ట్రాక్టర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.డంపర్ ప్రిన్స్ తొలగించడాన్ని ఉపసంహరించుకోవాలని,కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమం చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు చెన్నకేశవులు, బుర్ర మంజునాథ బాబు, రామ్మూర్తి,రమేష్ తో పాటు యూనియన్ నాయకులు చిన్నబ్బ, చంద్రయ్య, బాబు, నాగరాజు, శ్రీనివాసులు, సురేష్, సుబ్రహ్మణ్యం, మహేష్ విజయమ్మ, అరుణ, గంగమ్మ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ జెండా స్వీకరణ

**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 22 :**

శ్రీకాళహస్తిలోని ఎస్ ఎస్ బి మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. పింగళి వెంకయ్య రూపొందించిన భారత జాతీయ జెండాను మొదటిసారిగా. భారత రాజ్యాంగ సభ 1947 జూలై 22న జరిగినది. దేశంలో ఆమోదించిన సందర్భంగా ప్రతి ఏటా జాతీయ జెండా స్వీకరణ దినోత్సవం జరుపు కుంటూ ఉన్నామని తెలిపారు. జాతీయ జెండా అంటే వస్త్రం కాదు, ఎందరో త్యాగ వీరుల ప్రాణ త్యాగఫలంగా గుర్తించుకోవాలన్నారు.

